# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 231 | పేజీలు: 4 | వెల: రూ.4/- | శనివారం 18 ఏప్రిల్ 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


# లోక్‌సభలో వాగ్వాదం

### మహిళాబిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే కుట్ర: కేంద్రంపై రాహుల్ ధ్వజం

### మహిళా రిజర్వేషన్ల మాటున డీలిమిటేషన్

### అధికారాన్ని శాశ్వతం చేసుకునేందుకే మోదీ వ్యూహం : రాహుల్



## లోక్‌సభలో వీగిపోయిన మహిళా రిజర్వేషన్ అమలు సవరణ బిల్లు

మెజారిటీ సాధించలేకపోయిన ఎన్డీఏ

లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ఓటింగ్

బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు వ్యతిరేకంగా 230 ఓట్లు

మూడింట రెండొంతుల మెజారిటీ సాధించలేకపోయిన ఎన్డీఏ

2లో..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 (నమస్తే ఉదయం)**

ప్రభుత్వం ఇప్పుడు పెట్టేది అసలు మహిళా బిల్లే కాదని, 2023లోనే అది ఆమోదం పొందిందని ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ అన్నారు. ఇప్పుడు కొత్తగా మహిళా బిల్లు పెట్టాల్సిన అవసరమే లేదని చెప్పారు. మహిళాబిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. పాత మహిళా బిల్లును రద్దుచేసి కొత్త బిల్లు తీసుకురావాలని కేంద్రానికి సవాల్ విసిరారు. అప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎలాంటి అభ్యంతరం చెప్పకుండా మద్దతు ఇస్తుందని రాహుల్‌గాంధీ స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ బిల్లులపై శుక్రవారం మధ్యాహ్నం లోక్‌సభలో చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన కీలక కామెంట్స్ చేశారు. ఆ వ్యాఖ్యలు సభలో గందరగోళం సృష్టించాయి.

కేవలం అధికారాన్ని శాశ్వతం చేసుకునేందుకే ప్రధాని మోదీ ఈ రాజకీయ వ్యూహాన్ని పన్నారని ఆయన విమర్శించారు. బీజేపీ తమకు లాభం చేకూర్చేలా లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల సరిహద్దులను మార్చుకోవడానికి ప్రయత్నిస్తోందన్నారు. ఈ ప్రయత్నాన్ని 'గెర్రీమాండరింగ్'గా రాహుల్ అభివర్ణించారు. 2029 ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బీజేపీ ఈ కుట్రకు తెర తీసిందని, నియోజకవర్గాల పటాలను మార్చడం ద్వారా ప్రతిపక్షాల బలాన్ని తగ్గించాలని మోదీ చూస్తున్నారని రాహుల్ ఆరోపించారు.

మహిళా రిజర్వేషన్లే ఈ పార్లమెంటు సెషన్ అజెండా అయితే, తాము ఏమాత్రం సంకోచించకుండా ఈ క్షణంలోనే ఆ బిల్లుకు సంపూర్ణ మద్దతు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. 2023లో పార్లమెంటు ఆమోదాన్ని పొందిన మహిళా రిజర్వేషన్ చట్టం అమలు విషయంలో కేంద్ర సర్కారుకు సహకరించేందుకు మేం రెడీ. కానీ ఇప్పుడు కేంద్ర సర్కారు తేవాలని చూస్తున్నది మహిళా కోటా బిల్లులా కనిపించడం లేదని రాహుల్ విమర్శించారు. దానితో డీలిమిటేషన్‌కు లింకులు పెడుతున్నారని మండిపడ్డారు. భారతదేశ జాతీయ ఆలోచనా విధానంలో మహిళలు ఒక చోదక శక్తి అని ఆయన అన్నారు. మనమంతా ..మిగతా 2లో



## ప్రపంచ దేశాలకు

# ఇరాన్ శుభవార్త

### హర్మ్యూజ్‌ను పూర్తిగా తెరిచామంటూ ప్రకటన

హర్మ్యూజ్ జలసంధిని వాణిజ్య నౌకల కోసం తెరిచినట్లు ప్రకటించిన ఇరాన్

లెబనాన్‌లో కాల్పుల విరమణ కొనసాగినంత కాలం ఈ నిర్ణయం అమలు

నిర్ణీత మార్గంలోనే నౌకలు ప్రయాణించాలని స్పష్టం చేసిన ఇరాన్

ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చీ అధికారిక ప్రకటన

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 (నమస్తే ఉదయం)**

ఇటీవల కాలంలో చమురు, ఎల్పీజీ సంక్షోభంలో అల్లాడిపోతున్న ప్రపంచ దేశాలకు ఇరాన్ తియ్యని కబురు వినిపించింది. అంతర్జాతీయ వాణిజ్యానికి కీలకమైన హార్మ్యూజ్ జలసంధి విషయంలో ఇరాన్ కీలక ప్రకటన చేసింది. హర్మ్యూజ్ ను పూర్తిగా తెరిచినట్టు వెల్లడించింది. లెబనాన్‌లో అమలవుతున్న కాల్పుల విరమణ కొనసాగినంత కాలం, ఈ జలసంధి గుండా అన్ని రకాల వాణిజ్య నౌకల రాకపోకలకు అనుమతి ఇస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ విషయాన్ని ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చీ శుక్రవారం అధికారికంగా వెల్లడించారు. "లెబనాన్‌లో కాల్పుల విరమణ ఒప్పందానికి అనుగుణంగా, ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్ పోర్ట్స్ అండ్ మారిటైమ్ ఆర్గనైజేషన్ ఇప్పటికే ప్రకటించిన సమన్వయ మార్గంలో, మిగిలిన కాల్పుల విరమణ కాలానికి హర్మ్యూజ్ జలసంధి గుండా అన్ని వాణిజ్య నౌకల ప్రయాణానికి మార్గం పూర్తిగా తెరిచి ఉంటుంది" అని మంత్రి తన ప్రకటనలో పేర్కొన్నారు.

అంతర్జాతీయ చమురు వాణిజ్యంలో హర్మ్యూజ్ జలసంధి అత్యంత వ్యూహాత్మకమైనది. ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో ..మిగతా 2లో

## ద్వంద్వ పౌరసత్వం కేసు

# రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్

### నమోదుకు అలహాబాద్ హైకోర్టు ఆదేశం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 (నమస్తే ఉదయం)**

ద్వంద్వ పౌరసత్వం ఆరోపణలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని అలహాబాద్ హైకోర్టు ఆదేశించింది. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేయాలని లేదంటే కేంద్ర దర్యాప్తు సంస్థలకు నివేదించాలని లఖ్‌నవూ బెంచ్ ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వానికి సూచించింది. రాహుల్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని బీజేపీ కార్యకర్త దాఖలు చేసిన పిటిషన్‌ను లఖ్‌నవూలోని ప్రత్యేక కోర్టు తిరస్కరించింది. కింద కోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ ..మిగతా 2లో

# ధాన్యం సేకరణ కోసం కేంద్రమంత్రిని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి

కేంద్రమంత్రి జోషితో రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ

30 లక్షల మెట్రిక్ టన్నుల పారా బాయిల్డ్ ధాన్యం సేకరించాలని విజ్ఞప్తి

రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులపై చర్చ



**హైదరాబాద్, ఏప్రిల్ 17 (నమస్తే ఉదయం)**

కేంద్ర ఆహార, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిశారు. వానాకాలం యాసంగి పంటకు సంబంధించి 30 లక్షల మెట్రిక్ టన్నుల పారా బాయిల్డ్ ధాన్యం సేకరించాలని వారు కేంద్రమంత్రిని కోరారు. 2025-26 సీజన్‌కు గాను ..మిగతా 2లో

## రోహిత్ వేముల చట్టంపై

# కేబినెట్ సబ్ కమిటీ

### ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

రోహిత్ వేముల చట్టం రూపకల్పనపై కేబినెట్ సబ్ కమిటీ

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో కమిటీ ఏర్పాటు

ఉన్నత విద్యాసంస్థల్లో వివక్ష నివారణే లక్ష్యంగా బిల్లు

కమిటీలో మంత్రులు ఉత్తమ్, దామోదర, శ్రీధర్ బాబు, పొన్నం

**హైదరాబాద్, ఏప్రిల్ 17 (నమస్తే ఉదయం)**



తెలంగాణలోని ఉన్నత విద్యాసంస్థల్లో సామాజిక గుర్తింపు ఆధారిత వివక్షను నిరోధించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ అంశంపై "రోహిత్ వేముల తెలంగాణ (ఉన్నత విద్యలో గుర్తింపు ఆధారిత వివక్ష నివారణ) బిల్లు, 2026" రూపకల్పన కోసం ఒక కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఈ కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనరసింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ఇందులో సభ్యులుగా ఉంటారు. ఈ బిల్లుపై ..మిగతా 2లో



## రాజ్యసభ డిప్యూటి ఛైర్మన్‌గా

# మరోమారు హరివంశ్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 (నమస్తే ఉదయం)**

రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా హరివంశ్ నారాయణ్ సింగ్ ఎన్నికయ్యారు. ప్రతిపక్ష అభ్యర్థులు ఎవరూ నామినేషన్ దాఖలు చేయకపోవడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. ఆయన ఉపసభాపతి బాధ్యతలు చేపట్టడం ఇది మూడోసారి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ డిప్యూటీ ఛైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన అనుభవం రాజ్యసభకు ఎంతో అవసరమని అన్నారు. ఆయన అందరినీ కలుపుకుని వెళ్లాలని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు. హరివంశ్ నేతృత్వంలో సభ మరింత శక్తిమంతం అవుతుందని అన్నారు. రాజ్యసభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా నూతన ఉపసభాపతికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ప్రతిపక్షానికి కూడా తగిన ప్రాధాన్యం ఇస్తారని ఆశిస్తున్నట్టు తెలిపారు. ఆయన అందరివాడని అన్నారు. ఇటీవల ఆయన రాజ్యసభ పదవీకాలం ముగిసింది. దీంతో ఆయనను రాష్ట్రపతి కోటాలో నామినేట్ చేశారు.

## వానాకాలంలోగా

# సాయిల్ టెస్టింగ్ పూర్తి

కాళేశ్వరంపై ఎలాంటి దురుద్దేశ్యం లేదు

నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఛైర్మన్ జైన్‌తో చర్చించాం

20న సిఎం రేవంత్ మేడిగడ్డను పరిశీలిస్తారు

నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 17 (నమస్తే ఉదయం)**



కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డికి, తమ ప్రభుత్వానికి ఎలాంటి దురుద్దేశం లేదని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈనెల 20వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి మేడిగడ్డ బ్యారేజ్‌ను పరిశీలిస్తామని పేర్కొన్నారు. శుక్రవారం ఢిల్లీలో మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఛైర్మన్ అనిల్ జైన్‌తో కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజ్ మరమ్మతులు, ..మిగతా 2లో

# నాసిక్ టీసీఎస్‌లో బలవంతపు మతమార్పిడి..

తీవ్రంగా స్పందించిన మహారాష్ట్ర సీఎం

టీసీఎస్ లైంగిక వేధింపులు, మత మార్పిడి ఆరోపణలపై తొలిసారి సీఎం స్పందన

దీని వెనుక పెద్ద ముఠా ప్రమేయం ఉన్నట్లు ప్రాథమికంగా వెల్లడైందన్న సీఎం 2లో..

# నాసిక్ టీసీఎస్‌లో బలవంతపు మతమార్పిడి..

**తీవ్రంగా స్పందించిన మహారాష్ట్ర సీఎం**

**టీసీఎస్ లైంగిక వేధింపులు, మత మార్పిడి ఆరోపణలపై తొలిసారి సీఎం స్పందన**

**దీని వెనుక పెద్ద ముఠా ప్రమేయం ఉన్నట్లు ప్రాథమికంగా వెల్లడైందన్న సీఎం**

**సంస్థలో జరిగిన ఘటనను గుర్తించిందంటూ టీసీఎస్‌పై ప్రశంస**

**టీసీఎస్ యాజమాన్యం పోలీసుల దర్యాప్తుకు సహకరిస్తోందని వెల్లడి**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 (నమస్తే ఉదయం)**




నాసిక్‌లోని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) యూనిట్‌లో జరిగిన లైంగిక వేధింపులు, బలవంతపు మత మార్పిడి ఆరోపణలపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తొలిసారిగా స్పందించారు. ఈ ఘటన 'కార్పొరేట్ జిహాద్' చర్య అని తేలితే, దాని మూలాలను గుర్తించేందుకు దర్యాప్తు సంస్థలను రంగంలోకి దింపుతామని హెచ్చరించారు.

ఈ ఘటన అత్యంత తీవ్రమైనదని, దీని వెనుక పెద్ద ముఠా ప్రమేయం ఉన్నట్లు ప్రాథమికంగా వెల్లడైందని అన్నారు. సంస్థలో జరిగిన ఈ ఘటనను గుర్తించినందుకు ఆయన టీసీఎస్‌ను అభినందించారు. కంపెనీ యాజమాన్యం కూడా ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిందని, పోలీసులకు దర్యాప్తులో సహకరిస్తోందని తెలిపారు.

ఈ ఘటనకు మూల కారణాలు తెలుసుకోవడానికి పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు జరుపుతున్నారని తెలిపారు. ఈ ఘటనకు కారణమైన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలి పెట్టబోమని హెచ్చరించారు. పోలీసులు ఇప్పటి వరకు ఎనిమిది మందిని అరెస్టు చేసి, విచారణ జరుపుతున్నారని అన్నారు.

**బాధితురాలు పలుమార్లు ఫిర్యాదు చేసింది: నాసిక్ పోలీస్ కమిషనర్**

ఈ ఘటనకు సంబంధించి నాసిక్ పోలీస్ కమిషనర్ సందీప్ కార్నిక్ మాట్లాడుతూ, బాధితురాలు తన సమస్యపై పలుమార్లు హెచ్‌ఆర్ విభాగానికి ఫిర్యాదు చేసినప్పటికీ వారు పట్టించుకోలేదని అన్నారు. పైగా పని ప్రదేశాల్లో ఇలాంటివి సహజమని చెప్పి ఆమెను పోలీసులకు ఫిర్యాదు చేయకుండా అడ్డుకున్నారని తెలిపారు. నిందితులకు అతివాద భావజాల గ్రూపులతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతోందని అన్నారు.

# లోక్‌సభలో వాగ్వాదం

**మొదటి పేజీ తరువాయి...**

మహిళల జీవితాల ద్వారా ఎంతో ప్రభావితులం అయ్యామని, ఎన్నో విషయాలను నేర్చుకున్నామన్నారు.

కానీ కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్, జనాభా గణనలతో మహిళా కోటాకు ముడిపెట్టడం సరికాదన్నారు. మహిళా కోటా అమలుకు డీలిమిటేషన్‌తో అసలు సంబంధమే లేదని, దీన్ని వెంటనే అమల్లోకి తేవచ్చని రాహుల్ తెలిపారు. దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాలకు అన్యాయం చేసేలా నియోజకవర్గాల పునర్విభజన చేయడం అనేది దేశ వ్యతిరేక చర్య కంటే తక్కువేం కాదన్నారు. కులగణన డేటాను విస్మరించడం ద్వారా ఓబీసీ, దళిత, ఆదివాసీ వర్గాల హక్కులను కేంద్రం దోచుకుంటోందని ('హిస్సా చోరీ') ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఇంద్రజాలికుడు అడ్డంగా దొరికిపోయారు**

ప్రధాని మోదీని ఇంద్రజాలికుడితో పోలుస్తూ, ఆయన మ్యాజిక్ ట్రిక్స్ ఇప్పుడు పని చేయడం లేదని రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. ఇంద్రజాలికుడు ఇప్పుడు అడ్డంగా దొరికిపోయారు అని ఆయన విమర్శించారు. బాలాకోట్ స్ట్రైక్స్, నోట్ల రద్దు వంటివి గతంలో ప్రధాని చూపిన మ్యాజిక్ ట్రిక్స్ అని వ్యాఖ్యానించారు. ఇప్పుడు డీలిమిటేషన్ బిల్లు ద్వారా దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చాలని మోదీ చూస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత ఆరోపించారు. దేశ రాజకీయాల్లో జరుగుతున్న మార్పులను చూసి మోదీ ప్రభుత్వం భయపడుతోందని, అందుకే మహిళా రిజర్వేషన్ల ముసుగులో నియోజకవర్గాల పెంపు చేపట్టి తమ బలాన్ని పెంచుకోవాలని చూస్తోందన్నారు. నిజమైన శక్తి ఎప్పుడూ చీకటిలోనే దాగి ఉంటుంది, అది బయటకు కనిపించదని ఒక కథ రూపంలో ఇంద్రజాలికుడి ఉదాహరణను రాహుల్ వివరించారు.

**ప్రధానిని ఇంద్రజాలికుడు అని పిలవడం సరికాదు : రిజిజు**

ఇక రాహుల్ గాంధీ ప్రధానిని ఇంద్రజాలికుడు అని పిలవడం పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధమని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇలాంటి పదాలు అసభ్యకరమైన పదజాలం కిందకు వస్తాయన్నారు. ఇక రాహుల్ వ్యాఖ్యలపై స్పీకర్ ఓం బిర్లా జోక్యం చేసుకుని, సభలో గౌరవప్రదమైన భాషను వాడాలని హెచ్చరించారు. చర్చలోని అంశానికి లోబడి మాట్లాడాలని సూచించారు. ఈ క్రమంలో సభలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి, సభ గందరగోళంగా మారింది.

**16 ఇప్పుడొక చిక్కుముడిలా మారింది**

పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ప్రారంభమైన తేదీలోని 16 అనే అంకె ఇప్పుడొక చిక్కుముడిలా మారిందని రాహుల్ అన్నారు. ఈ తేదీ వెనుక ఒక పెద్ద రాజకీయ కుట్ర దాగి ఉందని ఆరోపించారు. రాహుల్ తన ఫోన్‌ను చూసుకుంటూ 16వ తేదీ కోసం ఎదురుచూడండి, ఆ నంబర్ 16లోనే ఈ చిక్కుముడికి సమాధానం ఉందని వ్యాఖ్యానించారు. ఏప్రిల్ 16న ప్రభుత్వం హడావుడిగా మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులను ప్రవేశపెట్టడం వెనుక ఒక రకమైన భయం కనిపిస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. 2029 ఎన్నికల నాటికి నియోజకవర్గాల మ్యాప్‌ను మార్చే ఉద్దేశంతోనే ఈ 16వ తేదీని ఎంచుకున్నారని రాహుల్ చెప్పారు. ఇవాళ ప్రధాని మోదీ ప్రసంగం శక్తి హీనంగా సాగిందని చెబుతూ, ఈ మొత్తం వ్యవహారమంతా "16" అనే అంకె చుట్టూ తిరుగుతోందని రాహుల్ చేసిన వ్యాఖ్యలు సభలో చర్చనీయాంశమయ్యాయి.

**కుల గణనను బేఖాతరు చేసే యత్నం**

'ఓబీసీలకు అధికారం, చట్టసభల్లో ప్రాతినిధ్యం ఇవ్వాలనే ఆలోచనే మోదీ సర్కారుకు లేదు. వాళ్ల అజెండా కూడా అదే. రాబోయే 15 సంవత్సరాల పాటు చట్టసభల్లో ప్రాతినిధ్యానికి కుల గణనతో ఎలాంటి సంబంధం లేకుండా చేసేందుకు కేంద్రం యత్నిస్తోంది. దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాల నుంచి చట్టసభల ప్రాతినిధ్యాన్ని లాక్కోవాలని బీజేపీ భావిస్తోంది. అలా జరగకుండా మేం అడ్డుకుంటాం. ఆయా రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని ప్రభుత్వం టచ్ చేయకుండా మేం చూస్తాం' అని రాహుల్ తెలిపారు.

**ఈ బిల్లు ఆమోదం పొందదని బీజేపీకి తెలుసు**

'యావత్ విపక్షాలు కలిసి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాన్ని ఓడిస్తాయి. డీలిమిటేషన్‌తో లింకు కలిగిన మహిళా కోటా బిల్లు ఆమోదం పొందదని బీజేపీకి బాగా తెలుసు. అయినప్పటికీ దేశ ఎలక్టోరల్ మ్యాప్‌ను (నియోజకవర్గాల స్వరూపాన్ని) మార్చేందుకు ఆ పార్టీ సిద్ధమైంది. ఇక ఇదే సమయంలో తనను తాను మహిళా పక్షపాతిగా చూపించుకోవాలని మోదీ భావిస్తున్నారు. బీజేపీ వాళ్లు తామే భారత ప్రజలం, తామే భారత సైనికులం అని భావిస్తున్నారు. వాస్తవం ఏమిటంటే, వాళ్లు అవేవీ కాదు. అందుకే భారత ప్రజలు, సైనికుల మాటున నిలిచి వ్యాఖ్యలు చేయడాన్ని బీజేపీ వాళ్లు ఆపాలి' అని రాహుల్ చెప్పారు.

శుక్రవారం లోక్‌సభలో చర్చ సందర్భంగా తీవ్ర గందరగోళం ఏర్పడింది. నియోజకవర్గాల పునర్విభజన వల్ల జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి. మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ మహిళలకు ప్రత్యేక కోటా కేటాయించాలని, కుల గణనను వెంటనే చేపట్టాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఇప్పుడు కేంద్రం ప్రవేశపెట్టిన మహిళా కోటా బిల్లు మహిళల సాధికారత కోసం కాదని, కుల గణనను పక్కదారి పట్టించేందుకే దీన్ని తెరపైకి తెచ్చిందని ఆయన మండిపడ్డారు. దీనిపై అధికార పక్షం తీవ్రంగా స్పందించడంతో సభలో వాగ్వాదం చోటుచేసుకుంది. బీజేపీ అధికారాన్ని శాశ్వతం చేసుకునేందుకు చిన్న రాష్ట్రాలు, దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని తగ్గించే కుట్ర చేస్తోందని ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేశారు.




వినతిపత్రం ఇచ్చి, నిరసన తెలుపుతున్న విఆర్‌ఏ వారసులు

## విఆర్‌ఏ వారసులకు విద్యా అర్హత ప్రకారముగా ఉద్యోగాలు ఇవ్వాలి

**విఆర్‌ఏల సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు చింత శివ**

**విఆర్‌ఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లాలోని తహసీల్దార్లకు వినతి పత్రం అందజేత**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17 (నమస్తే ఉదయం)**

విఆర్‌ఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని విఆర్‌ఏల సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు చింత శివ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లోని తహసీల్దార్లకు విఆర్‌ఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చింత శివ మాట్లాడుతూ గత ప్రభుత్వం 2023 జులై 24వ తేదీ నాడు జీవో నెంబర్ 81ను విడుదల చేసిన ఆ జీవోలో 20,555 వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరించాలని పొందుపరిచిన విధముగా విఆర్‌ఏల కుటుంబా లకు అందరికీ వర్తించే విధముగా జీవోను ఇచ్చినారని తెలిపారు. ఆ జీవోను 61 సంవత్సరాల లోపు ఉన్న 16,758 వీఆర్‌ఏలకు వారి చదువుకున్న హోదా ప్రకారంగా వివిధ శాఖల్లో సర్దుబాటు చేశారని, కానీ మిగిలిన 3797 వీఆర్‌ఏలను 61 వయసు పై బడిన వారీగా గుర్తించి వారికి రిటైర్మెంట్ లేదు కాబట్టి వారి వారసులకు విద్యా అర్హత ప్రకారముగా ఉద్యోగాలు ఇవ్వాలి అని జీవోలో పొందుపరిచారని వివరించారు. కానీ అప్పటికే ప్రభుత్వం మారి ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ఎన్నోసార్లు రెవెన్యూ శాఖ మంత్రికి మరియు ముఖ్యమంత్రి దృష్టికి పలు శాఖల మంత్రులకు ఎన్నో మార్లు జీవో 81లో మిగిలిపోయిన 3797 మంది వీఆర్‌ఏలు వారసులు మిగిలిపోయామని వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు. వీరి యొక్క డేటా కూడా సీసీఎల్‌ఏలో ప్రభుత్వం వెరిఫికేషన్ చేసి సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 33 నెలలు కావస్తున్నా కూడా న్యాయం జరగకపోవడంతో ఆందోళన చెందుతున్నామన్నారు. తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు లచ్చి రెడ్డి పిలుపు మేరకు తమ సమస్యల పరిష్కారానికి శాంతి యుతంగా శుక్రవారం తెలంగాణ లో ఉన్న వివిధ శాఖల ఉద్యోగస్తుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని తెలంగాణలో ఉన్న ప్రతి తహసీల్దార్ల ద్వారా ప్రభుత్వానికి తెలియజేసి వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లాలోని దేవరుప్పుల మండల తహసీల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని వివరించారు.



## లోక్‌సభలో వీగిపోయిన మహిళా రిజర్వేషన్ అమలు సవరణ బిల్లు

**మెజారిటీ సాధించలేకపోయిన ఎన్డీఏ**

**లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ఓటింగ్**

**బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు వ్యతిరేకంగా 230 ఓట్లు**

**మూడింట రెండొంతుల మెజారిటీ సాధించలేకపోయిన ఎన్డీఏ**

**హైదరాబాద్, ఏప్రిల్ 17 (నమస్తే ఉదయం)**

మహిళా రిజర్వేషన్ల అమలుకు ఉద్దేశించిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయింది. ఈ బిల్లు ఆమోదానికి 352మంది సభ్యుల మద్దతు అవసరం కాగా అనుకూలంగా 298 మంది వ్యతిరేకంగా 230 ఓట్లు పడ్డాయి. మొత్తం 528 మంది సభ్యులు ఓటేశారు. అధికార ఎన్డీయే మూడింట రెండొంతుల మెజార్టీ సాధించలేకపోవటంతో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. బిల్లు ఆమోదానికి 352మంది సభ్యుల మద్దతు అవసరం కాగా 298మంది మాత్రమే అనుకూలంగా ఓటు వేశారు. 54 ఓట్లు తక్కువగా వచ్చాయి. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయినందున డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు, కేంద్రపాలిత ప్రాంతాల బిల్లులను కేంద్రం వెనక్కి తీసుకుంది. ఈ మేరకు పార్లమెంటు వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు లోక్‌సభ ప్రకటన చేశారు. అనంతరం స్పీకర్ ఓం బిర్లా లోక్‌సభను వాయిదావేశారు.



## ధాన్యం సేకరణ కోసం కేంద్రమంత్రిని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి...**

యాసంగి పంట 90 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుందని కేంద్రమంత్రికి రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ధాన్యం సేకరణ, కేంద్ర ప్రభుత్వం వాటా సంబంధిత అంశాలపై కేంద్రమంత్రితో వారు చర్చించారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులను మంజూరు చేయాలని వారు కోరారు.

## వానాకాలంలోగా సాయిల్ టెస్టింగ్ పూర్తి

**మొదటి పేజీ తరువాయి...**

పునరుద్ధరణపై చర్చించామని తెలిపారు. గోదావరి వరదలు వచ్చేలోగా సాయిల్ టెస్టింగ్, డిజైన్లు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంపై కేసీఆర్ హయాంలో చేసిన పొరపాటు తెలంగాణ ప్రజలకు తెలుసునని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరాన్ని నిర్మించారని, అది కూలిపోయిందని అన్నారు. కాళేశ్వరంపై దాదాపు రూ.97 వేల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసి ఆ ప్రాజెక్టు నిర్మించారని తెలిపారు. కాళేశ్వరంపై ప్రతి ఏడాది రూ.10వేల కోట్ల వడ్డీ కడుతున్నామని తెలిపారు. ప్రజాధనం ఉపయోగించడంతోనే దాన్ని ఎలా రిపేర్ చేయాలో ఆలోచించి ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు అన్నీ విషయాలు గమనిస్తున్నారని అన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ డ్యామేజ్ సాయిల్ టెస్ట్, డిజైన్ల ఖర్చులను కాంట్రాక్ట్ సంస్థలే భరిస్తాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## ప్రపంచ దేశాలకు ఇరాన్ శుభవార్త

**మొదటి పేజీ తరువాయి...**

నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ తాజా నిర్ణయం వాణిజ్య వర్గాలకు ఊరటనిస్తోంది. అయితే, నౌకలు తమ దేశ మారిటైమ్ సంస్థ నిర్దేశించిన మార్గంలోనే ప్రయాణించాలనే షరతును ఇరాన్ విధించింది. లెబనాన్‌లో శాంతియుత వాతావరణం కొనసాగేలా చూసే చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## రోహిత్ వేముల చట్టంపై కేబినెట్ సబ్ కమిటీ

**మొదటి పేజీ తరువాయి...**

అధ్యయనం చేసి, చట్ట రూపకల్పనకు అవసరమైన సిఫార్సులు, సూచనలను సబ్ కమిటీ ప్రభుత్వానికి అందిస్తుంది. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఈ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తారని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జీవో ఆర్టీ నెం.490ని జారీ చేశారు. వీలైనంత త్వరగా తమ నివేదికను సమర్పించాలని కేబినెట్ సబ్ కమిటీని ఆదేశించారు.

## ద్వంద్వ పౌరసత్వం కేసు రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్

**మొదటి పేజీ తరువాయి...**

బీజేపీ కార్యకర్త దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన లఖ్‌నవూ బెంచ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. పౌరసత్వంపై నిర్ణయం తీసుకునే అధికారం తమకు లేదని ప్రత్యేక కోర్టు ఆ పిటిషన్‌ను తిరస్కరించింది. ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకున్న లఖ్‌నవూ బెంచ్ ఈ వ్యవహారంపై సరైన పరిశీలన జరగాలని పేర్కొంది. చట్ట ప్రకారం పరిశీలించేందుకు తగినచర్యలు తీసుకోవాలని యూపీ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.



## సమస్యల పరిష్కారానికే వార్డుల సందర్శన

**మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మీ..**

**గద్వాల మున్సిపాలిటీ 16 వార్డులో పర్యటన**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17(నమస్తే ఉదయం)**

ప్రజా పాలన... ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సమస్యలు నేరుగా తెలుసుకుని, తద్వారా పరిష్కరించేందుకే వార్డుల సందర్శన కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నర్సింహులు యాదవ్ తెలిపారు. శుక్రవారం ఉదయం గద్వాల మున్సిపాలిటీ లో 16వ వార్డు కౌన్సిలర్ వేదావతి వెంకటేశ్వర్ రెడ్డి తో కలిసి వార్డులో పర్యటించి ప్రజల ద్వారా సమస్యలు తెలుసుకున్నారు. భీంనగర్, రెవెన్యూ కాలనీ, తదితర కాలనీలో డ్రైనేజీ, తాగు నీరు, రోడ్ల మరమ్మతు తదితర సమస్యలపై ఆరా తీశారు. పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ కాలువల నిర్మాణాలపై స్థానిక కౌన్సిలర్, నాయకులతో కలిసి సమీక్షించారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో భీంనగర్, రెవెన్యూ కాలనీలో పెండింగ్ లో ఉన్న సీసీరోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు. అలాగే వార్డులో అన్యాక్రాంతమైన ప్రభుత్వ స్థలాలను కాపాడుతామని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. అలాగే కృష్ణానది మెయిన్ రోడ్డుకు ఆక్రమించుకొని నిర్మించిన ఇండ్ల నిర్మాణాలను కూడా తొలగించి సమస్యకు పరిష్కారం చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జానకీరామ్ సాగర్, నాయకులు నాగ శంకర్, సుంకన్న, మధు, మధు ముదిరాజు, తిరుమల్ రెడ్డి, వీరేష్, సత్యం, వార్డు ఆఫీసర్లు, జవాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తుంది

## పాత నగరాన్ని ఒరిజినల్ సిటీగా మారుస్తాం

## శాస్త్రి పురం ఆర్ఓబిని ప్రారంభించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**బుద్వేల్ , ఏప్రిల్ 17 (నమస్తే ఉదయం) :**

జంట నగరాలకు సంబంధించిన మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. శాస్త్రిపురం రోడ్డు ఓవర్ బ్రిడ్జిని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ రహమత్ బేగ్ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వీ కర్ణన్ లతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. 490 మీటర్ల పొడవు, 16.6 మీటర్ల వెడల్పుతో నాలుగు వరుసలుగా ఈ ఆర్వోబీని నిర్మించారు.మైలార్‌దేవ్‌పల్లి నుంచి వట్టేపల్లి మీదుగా ఫలక్‌నుమా ఆర్టీసీ డిపోలను అనుసంధానించే ఈ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.71 కోట్లు ఖర్చు చేసింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ప్రభుత్వం రోడ్ ఓవర్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేసి పూర్తి చేయలేకపోయిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గత ప్రభుత్వం మొదలుపెట్టి ప్రారంభించిన పనులను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని వెల్లడించారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించి, ప్రయాణాన్ని సులభతరం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.

పాత నగరాన్ని ఒరిజినల్ సిటీగా మారుస్తామన్నారు. చార్మినార్ పరిసర ప్రాంతాలలో టూరిస్టులను ఆకర్షించుకునే విధంగా వసతులు మరింత మెరుగుపరుస్తామన్నారు. మాటలకు పరిమితం కాకుండా పెండింగ్లో ఉన్న పనులన్నింటిని పూర్తి చేసి ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.

శాస్త్రిపురం ఆర్ఓ బి అందుబాటులోకి రావడంతో మైలార్‌దేవ్‌పల్లి నుంచి వట్టేపల్లి మీదుగా ఫలక్‌నుమా ఆర్టీసీ డిపోకు ప్రయాణించే వారికి 30 నిమిషాల సమయం ఆదా కానుందన్నారు. ప్రాజెక్ట్ పూర్తికావడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లా రెడ్డి, మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సామ ఇంద్రపాల్ రెడ్డి, ప్రేమ్ గౌడ్, ఎం. భాస్కర్ గౌడ్, దత్తు, ఎస్ జైపాల్, మొహమ్మద్ ఖాదర్, బాస శ్రీనివాస్, అడికే అర్జున్, బాబు రావు తదితరులు పాల్గొన్నారు.



రూ.71 కోట్ల తో నిర్మించిన శాస్త్రిపురం రోడ్డు ఓవర్ బ్రిడ్జి ని ప్రారంభిస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు. చిత్రం లో శాసనమండలి లో విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, శాసనమండలి సభ్యుడు మీర్జా రహ్మత్ బేగ్, గ్రేటర్ కమీషనర్ ఆర్ వీ కర్ణన్ లు



రోడ్డు ఓవర్ బ్రిడ్జి ని ప్రారంభిస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



మాణిక్యమ్మ కాలనీలో గల బస్తీ దవాఖాన కు ఫ్యాన్ ను బహుకరిస్తున్న బీజేపీ నాయకులు గుడిసె యాదయ్య

# ప్రజల భాగస్వమ్యంతో బస్తీ దవాఖానాలు అభివృద్ధి చెందుతాయి

## బీజేపీ నాయకులు గుడిసె యాదయ్య

**బుద్వేల్, ఏప్రిల్ 17 (నమస్తే ఉదయం) :**

ప్రజల భాగస్వామ్యంతో బస్తీ దవఖానాలు అభివృద్ధి చెందుతాయని బీజేపీ నాయకులు గుడిసె యాదయ్య అన్నారు. శుక్రవారం రాజేంద్ర నగర్ లోని బస్తీ దవఖానా ను అయన సందర్శించారు. దవాఖనలో నిరుపయోగంలో ఉన్న ఫ్యాన్లను చూసి వేసవిలో ఫ్యాన్ లేకుండా ఎలా విధులు నిర్వహిస్తున్నారని అడిగారు. తనవంతుగా ఒక ఫ్యాన్ ని బస్తీ దఖానాకు అందచేశారు. ఈ సందర్బంగా గుడిసె యాదయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ బస్తీ దఖానాలో ప్రజలు భాగ్యస్యములై , సమస్యలు పరిష్కరించుకుంటే, అన్ని విధాల సహకారం ఉంటుందని బరోసా ఇచ్చారు. అందుకోసం ప్రతి ఒక్కరు సహకారాలు అందించాలి నా ,వంతుగా ఈ చిన్న సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ద నేషనల్ అంబేద్కర్ సేన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పంబల రాజు, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గొడుగు సంజీవ, మాణిక్యమ్మ కాలనీవాసులు వేణు, బచ్చల రాజు ,తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగులకు స్కూటీ లను అందచేస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

# దివ్యాంగులకు స్కూటీలు, అంగన్‌వాడీలకు మొబైల్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**బుద్వేల్, ఏప్రిల్ 17 (నమస్తే ఉదయం) :**

పేదలు, దివ్యాంగుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ఐ.సి.డి.ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని రాజేంద్రనగర్ మండలానికి ప్రభుత్వం మంజూరు చేసిన త్రీ వీలర్ స్కూటీ లను, మొబైల్ ఫోన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపరిచేందుకు డిజిటల్ రిపోర్టింగ్ కోసం మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు కొత్త మొబైల్ ఫోన్లను అందజేసినట్లు తెలిపారు. దివ్యాంగులకు చేయూత ఇచ్చేందుకు ప్రత్యేక పథకాలను అమలు చేస్తుందన్నారు. లబ్ధిదారులు ఈ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల లబ్ధిదారులు పాల్గొన్నారు.



# నేడు హిమాయత్ సాగర్ సెక్షన్‌లో విద్యుత్ సరఫరాల అంతరాయం

**బండ్లగూడ, ఏప్రిల్ 16(నమస్తే ఉదయం)**

హిమాయత్‌సాగర్ సెక్షన్‌లో చెట్లు నరకడం వార్షిక సబ్-స్టేషన్ నిర్వహణ పనుల నిమిత్తం శనివారం వివిధ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ ఇంచార్జ్ అసిస్టెంట్ ఇంజనీర్ రమేష్ తెలిపారు. ఉదయం 09:30 గంటల నుండి 12:30 గంటల వరకు గంధమ్‌గూడ సబ్-స్టేషన్ నుండి వెలువడే రిచ్‌మండ్ విల్లాస్ ఫీడర్ పరిధిలో కీర్తి రిచ్‌మండ్ విల్లాస్, పిడటి కాలనీ ఎ, బి, సి, డి లోని కొంత భాగం, స్పెషల్ బ్లాక్స్, హైదర్షకోటే ఫీడర్ పరిధిలో వెంకటేశ్వర కాలనీ, డైమండ్ వ్యాలీ, ప్రస్తాహ్ నగర్, తిరుమల గార్డెన్, రాధా రీట్వర్స్ ఫేజ్-××, పావని హార్మొనీ విల్లాస్, బచ్‌పన్ స్కూల్, పద్మశ్రీ హిల్స్ మెయిన్ రోడ్‌లోని కొంత భాగం, సన్ సిటీ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన హిమగిరినగర్, గంధంగూడ, వెస్ట్ ఎండ్ కాలనీ, శాంతి నగర్, లక్ష్మీ నగర్, హైదర్‌షాకోట్ విలేజ్ మొదలైనవి 11:00 నుండి 13:00 గంటల వరకు, పీరంచెరు ఫీడర్ ఈ షాదన్ మెడికల్ కాలేజ్, షాదన్ ఇంజనీరింగ్ క్యాంపస్, పీరంచేరు విలేజ్, వసతి ఆనంది అపార్ట్‌మెంట్లు, గిరిధారి అపార్ట్‌మెంట్లు, ఎంపైర్ ఇన్‌సిగ్నియా విల్లాస్, పి అండ్ టి కాలనీ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన అక్బర్ కాలనీ, సబితా ఇంద్రారెడ్డి నగర్, పీరమ్‌చెరు లలో విద్యుత్ సరఫరా లో సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయన వివరించారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.



దళిత రత్న అవార్డు గ్రహీత బచ్చల రాజును సన్మానిస్తున్న బీజేపీ గోల్కొండ గోషామహల్ జిల్లా ఇంచార్జీ వై శ్రీధర్, తదితరులు

# దళిత రత్న అవార్డు గ్రహీత బచ్చల రాజుకు సన్మానం

**బుద్వేల్, ఏప్రిల్ 17 (నమస్తే ఉదయం) :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో దళితరత్న అవార్డులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిత్వ శాఖ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ కు చెందిన బచ్చల రాజు కు దళితరత్న అవార్డు అందచేశారు. సామాజిక సేవా రంగంలో ఆయన చేసిన కృషిని గుర్తిస్తూ ప్రభుత్వం ఈ పురస్కారం అందజేయడం స్థానిక ప్రజల్లో ఆనందాన్ని కలిగించింది. ఈ సందర్భంగా శుక్రవారం భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ పార్టీ ఆఫీస్ లో రాజు ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గోశామహల్ గోల్కొండ జిల్లా ఇంచార్జీ వై. శ్రీధర్ , డి యాదగిరి సీనియర్ నాయకుడు గుడిసె యాదయ్య డివిజన్ ఎస్ సి మోర్చా ప్రధాన కార్యదర్శి ఇ. వేణు గోపాల్ మంత్రి శేఖర్ భాస్కర్ యాదవ్ శేషి పెంటయ్య గాయనేశ్వర్ సతీష్ జంగయ్య రాములు రాజు బై మురళి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను తొలగించాలి

## కాటేదాన్ డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 17 (నమస్తే ఉదయం)**

కాటేదన్ డివిజన్ పరిధిలో నేతాజీ నగర్ ప్రాథమిక పాఠశాలలో ప్రహరీ లోపల విద్యుత్ అధికారులు విచ్చల విడిగా దేనికి ఉపయోగకారంగా లేకుండా విద్యుత్ స్తంభాలు వేసి వదిలేశారు . పాఠశాల విద్యార్థులు పి టి సమయం లో ఆడుకుంటూ స్తంభాలను ఢికొని గాయాలపాలవతున్నారు. ఎన్ని సార్లు విద్యుత్ అధికారులకు చెప్పిన పాటించుకోవటంలేదు అదే విధంగా శ్రీరామ్ నగర్ , వెంకటేశ్వర కాలనీ , నేతాజీ నగర్ కాలనీలో ఎక్కడ చూసినా మురికి నీరు రోడ్ల పై పారుతూ నడవడానికి వీలులేకుండా దుర్వాసన వెదజల్లుతూ పక్కనే ప్రాథమిక పాఠశాల ఉన్న , ప్రైవేట్ స్కూల్ లు ఉన్న ఎన్నో ఏళ్ల నుండి ఏరులై పారుతున్న



మురికి నీరుని బాగు చేయాలన్న సోయి లేకుండా స్థానిక నాయకులు ఉన్నారు.. అదే విధంగా ఎన్నో ఏళ్లనాటి దాదాపుగా 20 సంవత్సరాల ముందు ఇల్లు లేని సమయం వేసిన కరెంట్ స్తంభాలు ఇపుడు ఇళ్ళ మధ్యలోనుండి వేర్లు వేలాడుతూ ఇళ్ళకితాకేవిధంగా ఉన్నాయి. ఎవరైనా ఇల్లు కట్టుకుందాం అంటే కరెంట్ వేర్లు తాకుతాయి అన్న భయంతో ఎన్నో సార్లు విద్యుత్ సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్నా పట్టి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారుల కాలువ నీళ్లపై దృష్టి సాధించి కరెంట్ పోల్ మరియు వేలాడుతున్న వైర్లని మరమ్మత్తు చేసి స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అదే విధంగా వాటర్ వర్క్ ఉన్నత అధికారులు మురికి నీరు రోడ్ల పై పారకుండా అధికారులు దీనిపై దృష్ట సాధించి చుట్టుపక్కల ఉన్న పాఠశాల విద్యార్థులకు అదే విధంగా పాదచారులకు అసౌకర్యం కలగకుండా చూడాలని స్థానికులు కోరుకుంటున్నారు. అదే విధంగా నేతాజీ నగర్ ప్రాథమిక పాఠశాలలో ఐమాక్స్ వీధి దీపాలు రాక కొందరు గుర్తు తెలియని వ్యక్తులు పహారీగోడ దూకి అక్కడి నల్లలు పైప్ లైన్ లను ధ్వంసం చేసి అసంగిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు అని తెలియజేశారు. ఆ సందర్శించిన వారిలో డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ మాజీ కౌన్సిలర్ , కొంపల్లి జగదీష్ , వెంకటరమణ , అశోక్ కుమార్ , అనిల్ , మల్లేష్ యాదవ్ , సింహాచలం , రిషి మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు..

# వేరు వేరు సంఘటనలలో ఇద్దరు వ్యక్తుల ఆత్మహత్య

**బుద్వేల్, ఏప్రిల్ 17 (నమస్తే ఉదయం) :**

అనుమానాస్పద స్థితిలో విద్యార్థి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ ముత్తు యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం... కాళీ మందిర్ ఎన్ఎఫ్సీ కాలనీలో భార్గవ్ కుమార్ (21) మరో ముగ్గురు స్నేహితులతో కలిసి నివాసం ఉంటున్నాడు.జె బి ఐ టి కాలేజీలో నాలుగవ సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్నాడు. గురువారం ఇంట్లో ఎవరు లేని సమయంలో డోర్ కు లాక్ వేసి తాడుతో భార్గవ్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్గవ్ స్నేహితుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. భార్గవ్ మృతికి ప్రేమ వ్యవహారమే కారణమా ?. లేదంటే మరి ఏదైనా కారణం ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

**మరో ఘటనలో...**

కుటుంబ కలహాలతో హిమాయత్ సాగర్ కి చెందిన వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డాడు. రాజేష్ (32) దినసరి కూలీగా పని చేస్తున్నాడు. ఈ మధ్య మద్యానికి బానిసై తరచు భార్య తో గొడవలు పడుతున్నాడు. దింతో రాజేష్ భార్య తన ఇద్దరు అమ్మాయలను తీసుకుని భర్త ను వదిలేసి పుట్టింటికి వెళ్ళిపోయింది. మనస్థాపనికి గురైన రాజేష్ ఇంట్లో ఎవరు లేని సమయం లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శవాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మోకాలు శస్త్ర చికిత్స లో మెరుగైన వైద్యం అందిస్తున్న జర్మన్ టైన్ హాస్పిటల్స్




భారత మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ చేతుల మీదుగా ఛాంపియన్స్ ఆఫ్ ద చేంజ్ అవార్డు తీసుకున్న డాక్టర్ మీర్ జవాద్ జార్ ఖాన్




అవార్డు




తెలంగాణ రాష్ట్ర మాజీ గవర్నర్ డాక్టర్ తమిళీ సై సౌందరాజన్ చేతుల మీదుగా ఐకానిక్ జాయింట్ రీప్లేస్ మెంట్ సర్జన్ ఆఫ్ తెలంగాణ అవార్డు అందుకున్న డాక్టర్ మీర్ జవాద్ జార్ ఖాన్




జర్మంటైన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మీర్ జవాద్ జార్ ఖాన్

## డాక్టర్ మీర్ జవాద్ జార్ ఖాన్ నేతృత్వంలో మెరుగైన చికిత్స

**బుద్వేల్, ఏప్రిల్ 17 (నమస్తే ఉదయం) :**

మోకాలు శస్త్ర చికిత్స, రోబోటిక్ జాయింట్ రీప్లేస్ మెంట్ ప్రపంచ స్థాయి డాక్టర్ గా పేరున్న డాక్టర్ మీర్ జవాద్ జార్ ఖాన్ స్థాపించిన జర్మన్ టైన్ హాస్పిటల్స్ పలువురి మన్ననలు పొందుతోంది. మోకాలు చిప్ప అరిగిన వారికి శస్త్ర చికిత్సలు చేసి తిరిగి మామూలు మనిషి గా నడిచేలా డాక్టర్ మీర్ జవాద్ జార్ ఖాన్ చికిత్స అందిస్తున్నారు. అంతే కాకుండా వివిధ రకాల అనారోగ్య సమస్యలతో వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందిస్తున్నారు. డాక్టర్ మీర్ జవాద్ జార్ ఖాన్ సేవలను గుర్తించి భారత ప్రభుత్వం తరపున మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ఛాంపియన్స్ ఆఫ్ ది చేంజ్ అవార్డు తో 2023 ఫిబ్రవరి 26న సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి కె జి బాలకృష్ణన్, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గ్యాన్ సుధా మిశ్రా తదితరులు డాక్టర్ మీర్ జవాద్ జార్ ఖాన్ ను అభినందించారు.

**ఐకాన్ జాయింట్ రీప్లేస్ మెంట్ సర్జన్ ఆఫ్ తెలంగాణ గా గవర్నర్ చేతుల మీదుగా అవార్డు :**

జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ గా ప్రసిద్ధికెక్కిన డాక్టర్ మీర్ జవాద్ జార్ ఖాన్ కు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గా పనిచేసిన డాక్టర్ తమిళ సై సౌందర రాజన్ ఐకానిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ ఆఫ్ తెలంగాణ అవార్డును 2022 డిసెంబర్ 6వ తేదీన అందజేశారు.

# ఒక్క ప్రాణం కూడ పోకూడదు...







## గోల్డెన్ అవర్‌ను కాపాడితేనే జీవితం: ఎస్పీ శ్రీనివాసరావు పిలుపు

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17(నమస్తే ఉదయం)**

జోగులాంబ గద్వాల్ జిల్లాలో రోడ్డు భద్రతపై అరుదైన చైతన్య తరంగం ఉద్భృతమైంది. శుక్రవారంగద్వాలలోని వజ్రా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన "అరైవ్ అలైవ్" కార్యక్రమం కేవలం అవగాహన సమావేశం కాదు... ప్రాణాలను కాపాడే ప్రజా ఉద్యమంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న "99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా జరిగిన ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు వేదికపై నుంచి ఇచ్చిన సందేశం సభను కదిలించింది --- "నా గ్రామంలో యాక్సిడెంట్ వల్ల ఒక్క ప్రాణం కూడా పోకూడదు... ఇది ప్రతి సర్పంచ్ తీర్మానంగా మారాలి" అని గట్టిగా పిలుపునిచ్చారు.

ఆయన మాటల్లో స్పష్టత, ఆవేదన, బాధ్యత స్పష్టంగా ప్రతిబింబించాయి. గ్రామాల్లో హెల్మెట్ వినియోగాన్ని కచ్చితంగా అమలు చేయాలని, చిన్న వయస్సులో ట్రాక్టర్లు నడపడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. "చిన్న నిర్లక్ష్యం పెద్ద విషాదానికి కారణమవుతుంది" అని హెచ్చరించారు.

"గోల్డెన్ అవర్" ప్రాముఖ్యతను వివరిస్తూ --- ప్రమాదం జరిగిన మొదటి గంటలోపు బాధితుడిని ఆసుపత్రికి చేర్చితే ప్రాణాలను కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. బాధితులను ఆసుపత్రికి తరలించే వారికి ఎటువంటి చట్టపరమైన ఇబ్బందులు ఉండవని స్పష్టం చేసి ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించారు.

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "క్యాష్‌లెస్ ట్రీట్మెంట్ ఆఫ్ రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్స్ స్కీమ్" గురించి వివరిస్తూ --- ప్రమాద బాధితుడిని ఆసుపత్రికి చేర్చిన వారికి ₹25,000 ప్రోత్సాహకం, బాధితుడి చికిత్సకు ₹1.5 లక్షల వరకు ఖర్చును ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అత్యంత ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది

ఎస్పీ శ్రీనివాసరావు స్వయంగా వేదికపై సీపీఆర్ ప్రదర్శించడం. ఒక ఉన్నతాధికారి స్వయంగా ప్రాణరక్షణ విధానాన్ని చూపించడం పాల్గొన్న వారిని ఆశ్చర్యానికి గురిచేయడంతో పాటు స్ఫూర్తినిచ్చింది. వైద్య నిపుణులు రాజు, షఫీ, అభినేష్ ల బృందం ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన అత్యవసర చర్యలను ప్రాక్టికల్‌గా వివరించారు. శ్వాస మార్గాలను సరిచేయడం, రక్తస్రావాన్ని అదుపులో పెట్టడం, వెంటనే అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడం, సీపీఆర్ విధానం వంటి అంశాలను స్పష్టంగా తెలియజేశారు. సభలో పాల్గొన్న సర్పంచులు, యువత ఈ శిక్షణను ఆసక్తిగా స్వీకరించారు.

ఈ సందర్భంగా డీఎస్పీ వై. మొగులయ్య మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల పాత్ర అత్యంత కీలకమని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ టంగుటూరు శ్రీను మాట్లాడుతూ, గ్రామ స్థాయి నుంచి అవగాహన పెంపొందితేనే నిజమైన మార్పు వస్తుందని సూచించారు. కార్యక్రమాన్ని సమన్వయం చేసిన ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ, "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్లి ప్రజల్లో ప్రాణ భద్రతపై స్థిరమైన అవగాహన కల్పించడమే లక్ష్యమని, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనంపై పోలీస్ స్టేషన్‌కు ఎవరూ రావద్దని స్పష్టం చేశారు. గద్వాల్ రూరల్ ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డిఎస్పీ వై. మొగులయ్య, సిఐ టంగుటూరు శ్రీను, గ్రామ సర్పంచులు, యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో అమావాస్య పూజలు

### ఆలయానికి వంట సామాగ్రి అందజేసిన భక్తులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17(నమస్తే ఉదయం)**


మున్సిపాలిటి పరిధిలోని 3వ వార్డులోని హామాలి కాలనీలో శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయంలో అమావాస్య పూజలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. అన్నదానం ఏర్పాట్ల కోసం వంటపాత్రలు, వంట సామాగ్రిని దాతలు వెంకటేశ్వర్లు, నరేష్ లు ఆలయానికి అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నాగులు యాదవ్, మార్కెట్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ఆలూరు మాజీ ఎంపిటిసి ఆనంద్ గౌడ్ దాతలను శాలువాతో సన్మానించారు. ఈ కార్య క్రమంలో హన్మంతు రెడ్డి, టైలర్ శీను,గంగాధర్ రెడ్డి,లక్ష్మన్న, గడ్డం నర్సింహ్మా, పెద్ద నర్సంహ్మాలు, తదితరులు పాల్గొన్నారు.

## డీలిమిటేషన్ పేరిట దక్షిణాదిపై దాడి... బీజేపీ వెంటనే క్షమాపణ చెప్పాలి

### రాజకీయాలను పక్కనపెట్టి దక్షిణాది హక్కుల కోసం ఐక్యంగా ముక్తకంఠంతో పోరాడాలి

### కూకట్‌పల్లి కాంగ్రెస్ యువనేత గాదె శివ డిమాండ్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 17 (నమస్తే ఉదయం)**



డీలిమిటేషన్ బిల్లు చట్టసభలకు వచ్చిన ఈ కీలక సమయంలో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన ఎంపీలు, అధికార పార్టీలు, ప్రతిపక్ష పార్టీలు అన్నీ కలిసి మన హక్కుల కోసం ముక్తకంఠంతో పోరాడాల్సిన అత్యవసర పరిస్థితి ఏర్పడింది. రేవంత్ రెడ్డి ఇప్పటికే తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించారు. అలాగే ఎం.కె. స్టాలిన్, పినరాయి విజయన్ కూడా దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయాన్ని గట్టిగా ప్రశ్నించారు. ఈ రోజు మీరు ప్రశ్నించకపోతే, రేపు దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయానికి మీరు కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఇది కేవలం రాజకీయ అంశం కాదు -- భవిష్యత్తులో మన రాష్ట్రాల అభివృద్ధి, హక్కులు, న్యాయం అన్నీ ప్రమాదంలో పడే పరిస్థితి. బీఆర్ఎస్, స్థానిక బీజేపీ, టీడీపీ, జనసేన, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయాలను పక్కనపెట్టి దక్షిణాది హక్కుల కోసం ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఇది. తెలంగాణ రాష్ట్రం వేలాది అమర వీరుల త్యాగాల ఫలితం. సోనియా గాంధీ ప్రజల భావోద్వేగాన్ని గౌరవించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమం చేశారు. అలాగే సుష్మా స్వరాజ్ కూడా తెలంగాణ ఏర్పాటుకు మద్దతు ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందే. అలాంటి పవిత్రమైన రాష్ట్రాలను అవమానించేలా బీజేపీకి చెందిన కొందరు నాయకులు మాట్లాడటం తీవ్రంగా ఖండించాల్సిన విషయం. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలను పాకిస్తాన్‌తో పోల్చడం తెలుగు ప్రజలను అవమానపరచటమే. ఇది రెండు రాష్ట్రాల ప్రజల గౌరవాన్ని దెబ్బతీసే చర్య. బీజేపీ ఇప్పటికే విభజన హామీలను అమలు చేయకుండా, బడ్జెట్‌లో సరైన నిధులు కేటాయించకుండా దక్షిణాది రాష్ట్రాలను నిర్లక్ష్యం చేస్తున్న బీజేపీ, ఇప్పుడు ఇలాంటి వ్యాఖ్యలతో మరింత అవమానానికి పాల్పడుతోంది. దీనిపై బీజేపీ కేంద్ర నాయకత్వం నుంచి స్థానిక నాయకుల వరకు ప్రతి ఒక్కరూ బేషరతుగా క్షమాపణ చెప్పాలి. గత పన్నెండు సంవత్సరాలుగా దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయానికి ప్రజలు గట్టి గుణపాఠం చెప్పే రోజు దగ్గరలోనే ఉంది. దక్షిణాది రాష్ట్రాల హక్కులను కాపాడుకోవడం కోసం మేము సిద్ధంగా ఉన్నాం. బీజేపీ వెంటనే తన వైఖరిని మార్చుకుని క్షమాపణ చెప్పాలి, లేదంటే ప్రజల తీర్పు తీవ్రంగా ఉంటుంది.



## ఆలయాలకు పోటెత్తిన భక్తులు

**గద్వాల జిల్లా ప్రతినిధి(కేటిదొడ్డి), ఏప్రిల్ 17(నమస్తే ఉదయం)**

అమావాస్య సందర్భంగా కేటిదొడ్డి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన పాగుంటా శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి శుక్రవారం భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అఖండ భజనలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**కన్నుల పండువగా స్వామీ వారి కళ్యాణోత్సవం**

అమవాస్య సందర్భంగా పాగుంటా శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా కొనసాగింది. తెల్లవారుజామున ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఉదయం ప్రాతఃకాల పూజలు, అభి షేకం, దీక్షా హోమం, శాంతిహోమం, పూర్ణాహుతి, చక్ర స్నానం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంత రం అలివేల మంగ సమేత లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం మహామంగళ హారతి, మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రథోత్సవ కార్యక్రమాని నిర్వహించారు.





## తెలంగాణను పాకిస్తాన్‌తో పోలుస్తూ తేజస్వి సూర్య మాట్లాడిన మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలి

### 60 ఏళ్ల తెలంగాణ పోరాటం గురించి తెలుసుకో

### తెలంగాణ రాష్ట్ర ఎదుగుదలను బిజెపి పాలకులు ఓర్వలేక పోతున్నారు

### బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య పై మండి పడ్డ తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ విదార్థి నాయకులు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 17 (నమస్తే ఉదయం)**

బిజెపి ఎంపీ తేజస్వి సూర్య పార్లమెంట్ సమావేశాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును, ఇండియా, పాకిస్తాన్ ల అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం విభజించారని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్ తో పోలుస్తూ కించపరుస్తూ మాట్లాడారు. తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో తెలంగాణ ను కించపరుస్తూ మాట్లాడిన మాటలు ఏదైతే ఎంపీ మాట్లాడారో వాటిని వెంటనే వెన్నకితిస్కోని, తెలంగాణ ఉద్యమకారులకు, యావత్ తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని తెలంగాణ ఎన్ నాయకుడు గొల్ల జాన్ హెచ్చరించారు.తెలంగాణ గురించి, తెలంగాణ పోరాటం గురించి అవగాహన లేకుండా మాట్లాడడం సరికాదు అని అన్నారు. ఒకప్పుడు మీ కర్ణాటక ప్రాంతాలు కూడా హైదరాబాద్ రాష్ట్రంలో భాగమే..! నిజాం పాలనలో ఉన్నవే, తెలంగాణ చరిత్ర నీకు తెలవదు, మీ నరేంద్ర మోడీకి తెలవదు..! మీ తాత ముత్తాతల చరిత్ర ఏందో.. తెలుసుకొని మాట్లాడు తేజస్వి సూర్య..! బ్రిటిష్ కాలంలో ఇండియా - పాకిస్తాన్ విభజన ఎప్పుడు జరిగింది.? ఏపీ, తెలంగాణ విభజన ఎందుకు జరిగిందో..? అవగాహన లేకుండా రెండింటిని పోల్చుతూ మాట్లాడడం నీ తెలివి తక్కువ తనానికి నిదర్శనం అని అన్నారు. ఇలాంటి సిగ్గుమాలిన మాటలు మాట్లాడితే తెలంగాణలోనే కాదు.. నీ కర్ణాటకలోనూ నిన్ను చెప్పులతో కొడతారు..! అవకాశం వచ్చినప్పుడల్లా బిజెపి నేతలు తెలంగాణ పట్ల అక్కస్సును వెళ్లగాక్కుతున్నారు. తెలుగు రాష్ట్రాలు విడిపోయినప్పటికీ.. ఏ చిన్న సంఘటన కూడా జరగకుండా కలిసిమెలిసి జీవనం సాగిస్తున్న తీరు బిజెపి పాలకులకు కంటగింపుగా కనపడుతుందా...? తెలంగాణ రాష్ట్ర ఎదుగుదల ఓర్వలేక పోతున్నారా..? బిజెపి ఎంపీ అలా అడ్డగోలుగా మాట్లాడుతున్నా తెలంగాణ రాష్ట్రం నుంచి పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎనిమిది మంది ఎంపీలు, అందులోని ఇద్దరు కేంద్ర మంత్రులు.. నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం సిగ్గుచేటు. తేజస్వి సూర్య వ్యాఖ్యల పట్ల ప్రజలకు ఏం సమాధానం చెబుతారు.? తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన వారిని.. ఉద్యమంలో జైలుకెళ్ళి, లాఠీ దెబ్బలు తిన్న ఉద్యమకారుల త్యాగాలను బిజెపి ఇంత చులకనగా చూస్తుందా..?అని గొల్ల జాన్ తన ఆవేదనను వ్యక్తం చేశారు.



## యాచారం మండలంలో రైతులకు నేల ఆరోగ్య నిర్వహణపై అవగాహన

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17(నమస్తే ఉదయం)**

రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలో నేల ఆరోగ్య నిర్వహణ సమతుల్య ఎరువుల వాడకంపై విస్తృత అవగాహన కల్పించారు.రంగారెడ్డి జిల్లా యాచారం మండలం నల్లవెల్లి గ్రామంలో ఏప్రిల్ 17, 2026న ఐసీఏఆర్-సీఆర్ఐడీఏ వారు నేల ఆరోగ్య నిర్వహణ , సమతుల్య ఎరువుల వాడకంపై ఒక అవగాహన ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ శాస్త్ర శాస్త్రవేత్త డాక్టర్ బి. భార్గవి, పాల్గొన్నవారికి స్వాగతం పలికి, సుస్థిర పోషక నిర్వహణ పద్ధతులను ప్రోత్సహించడంలో ఈ ప్రచార కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. నేల శాస్త్ర ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె. శ్రీనివాస్, నేల పరీక్ష ఆధారిత సమతుల్య ఎరువుల వాడకం అవశ్యకతను నొక్కిచెప్పారు . యూరియాను అధికంగా వాడటం వల్ల నేల ఆరోగ్యం, పంట ఉత్పాదకత , పెట్టుబడి ఖర్చులపై కలిగే దుష్ప్రభావాలను వివరిస్తూ రైతులను హెచ్చరించారు. నేల శాస్త్ర సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రియా గురవ్, రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించడంలో మరియు నేల ఆరోగ్యాన్ని కాపాడటంలో జీవ ఎరువుల ప్రయోజనాలను వివరించారు. ఆమె జీవ ఎరువులను ఉపయోగించి విత్తన శుద్ధి పద్ధతులను కూడా ప్రదర్శించారు. సుస్థిర వ్యవసాయం కోసం సమీకృత పోషక నిర్వహణలో భాగంగా సేంద్రియ , పచ్చిరొట్ట ఎరువులను కూడా చేర్చాలని డాక్టర్ భార్గవి రైతులకు సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేల నమూనా సేకరణకు సంబంధించిన సరైన విధానంపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు, క్షేత్ర స్థాయిలో మెరుగైన పోషక నిర్వహణ పద్ధతులకు మద్దతుగా నేల నమూనా సేకరణ పద్ధతులపై సమాచార సాహిత్యాన్ని పంపిణీ చేశారు.

# పార్లమెంట్‌లో కీలక చర్చల వేళ ప్రజాప్రతినిధులతో బొక్క బాల్‌రెడ్డి భేటీ











**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17(నమస్తే ఉదయం)**

దేశ ప్రజాస్వామ్యానికి దేవాలయమైన పార్లమెంట్ భవనాన్ని రాజేంద్రనగర్ నియోజకవర్గ నాయకులు బొక్క బాల్‌రెడ్డి శుక్రవారం సందర్శించారు. పార్లమెంట్‌లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అమలు , దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన (డీ లిమిటేషన్) వంటి చారిత్రాత్మక అంశాలపై చర్చలు జరుగుతున్న కీలక సమయంలో ఆయన ఈ పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా బాల్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మని కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ పర్యటనలో భాగంగా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలు మరియు కీలక నేతలను కలిసి ప్రస్తుత దేశ రాజకీయ పరిణామాలు, తెలంగాణ అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా బొక్క బాల్‌రెడ్డి మాట్లాడుతూ..."మహిళా సాధికారతకు దేశ ప్రజాస్వామ్య బలోపేతానికి బాటలు వేసే 33 శాతం రిజర్వేషన్ల నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాను. చారిత్రాత్మక చర్చలు జరుగుతున్న వేళ పార్లమెంట్‌ను సందర్శించడం ఒక గొప్ప అనుభూతిని ఇచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఎంపీ డీకే అరుణ, ఇతర జాతీయ నాయకులతో జరిగిన చర్చలు ప్రజా సేవలో మరింత ఉత్సాహంతో పని చేయడానికి నాకు స్ఫూర్తినిచ్చాయి," అనిఎ పేర్కొన్నారు.దేశ భవిష్యత్తును నిర్ణయించే ఇటువంటి కీలక ఘట్టాలను ప్రత్యక్షంగా వీక్షించడం తనపై బాధ్యతను మరింత పెంచిందని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733